ఆంధ్రసచిత్రవారపత్రిక

ప్రతి శుక్రవారం | కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో, తాజా సినీవార్తలతో వెలువడుతున్నది | తప్పక చదవండి

ఉదయం

సంపుటం

సంచిక

24-4-1975

THE ANDHRAPATRIKA

Regd. H / VI. NO. 49

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటి : 62
సంచిక : 23
పుటలు : 4
వెల : 25 పైసలు

మిగులు భూముల డిక్లరేషనులపై అభ్యంతరాల సేకరణకు ఏర్పాటు

హైదరాబాదు, ఏప్రిల్ 23 : గరిష్ట భూపరిమితుల చట్టం కింద కమిటీల మిగులు భూములను గుర్తించడం ఈనెల 11 నాటికి రాష్ట్రం మొత్తం మీద 3.87లక్షల డిక్లరేషన్‌లు దాఖలు అయినట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు విలేకరులకు తెలియజేశారు. కాని ఇప్పటికీ 2.60లక్షల డిక్లరేషన్‌లు మాత్రమే దాఖలు కాగలవని ప్రభుత్వం లెక్కవేసింది. అంటే 127 వేల డిక్లరేషన్‌లు లేనట్లే దాఖలైనవన్నమాట.

ఇప్పుడు డిక్లరేషనులను సేకరిస్తున్నారు. వాటిని కేంద్రాలతో నోటీసుబోర్డులపై ఉంచుతారు. ప్రజలు వీటిని పరిశీలించి, అభ్యంతరాలు ఏవైనా వుంటే దాఖలు చేయవచ్చునని కూడా ప్రభుత్వ ప్రతినిధి వివరించారు.

వివిధ జిల్లాలలో దాఖలైన ఈ డిక్లరేషన్‌ల పరిశీలనకు 200 మంది స్పెషల్ తాసిల్దార్లను కూడా ప్రభుత్వం నియమించింది.

నిర్ణీతమైన తేదీనాటికి దాఖలైన డిక్లరేషనులలో తెలంగాణాలో వెనకబడిన జిల్లాలలో మెదక్ జిల్లా (37000) లో అత్యధికం అయినాయి. ఆ ప్రాంతంలో మరో వెనకబడిన జిల్లా మహబూబ్‌నగర్‌లో 36000 దాఖలైనాయి. కోస్తాజిల్లాలలో విశాఖపట్నం జిల్లాలో అతిస్వల్పం (9000) దాఖలైనాయి.

జిల్లాలవారీగా డిక్లరేషన్‌ల వివరాలు ఇవి —

నల్గొండ (37,000), మహబూబ్‌నగర్ 36,000, విశాఖపట్నం 9,000, కడప 10,000, చిత్తూరు 10,000, శ్రీకాకుళం 12,000, అనంతపురం 27,000, నెల్లూరు 14,000, తణ్ణీరుమావిడి — 22,000, కృష్ణా 21,000, గుంటూరు 21,000, కర్నూలు 20,000, పశ్చిమగోదావరి 20,000, వరంగల్లు 15,000, నిజామాబాద్ 10,000 మెదక్,18,000, ఖమ్మం 15,000, ప్రకాశం 17,000 కొత్తగూడెం 17,000, కరీంనగర్ — 17,000, ఖమ్మంజిల్లా వివరాలు ఇంకా తెలియలేదు.

ఇప్పటికీ ఈ గడువు తర్వాత కూడా డిక్లరేషనులు వస్తున్నవని రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు. వ్యక్తి దాటిన తర్వాత దాఖలైన వాటిపై చట్టం ప్రకారం ఎటువంటి కిక్కా చర్యలు తీసుకోవాలో ప్రభుత్వం నిర్ణయించగలదన్నారు.

దాఖలైన డిక్లరేషనులను ఈ నెలఖరు నాటికి ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ప్రకటించడం జరుగుతుందని ప్రకటించిన 15 రోజులలోగా గ్రామ వ్యవసాయదారులు తమకు ఏవైనా అభ్యంతరాలు ఉండే అర్జీలను ఏవో తెలుపుకోవచ్చునన్నారు.

ఈ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా నియమించబడిన డిప్యూటీ తాసిల్దార్లు డిక్లరేషనులు, అనే మాటలు, సరిహద్దులు జరుపుతారు. డిప్యూటీ తాసిల్దార్లు నియోజకవర్గ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారు. ఈ కార్యక్రమం అంతటికీ కొన్ని నెలల సమయం పట్టవచ్చు అయినా అందరూ వెనారు. భవిష్యత్తులో ఘనాలా పారదర్శకంగా అప్పటికంటే చాలా తక్కువ సమయంలో పూర్తి చేయగలరని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు ఎదురైనప్పుడు ఈ పద్ధతిని అనుసరించవచ్చునని మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి వాయుడు అన్నారు.

ఈ ప్రాజెక్టుకి 17కోట్ల రూపాయలు అంచనా వేశారు. బడిపిల్లమందలి ఈ ప్రాజెక్టు మంజూరుచేశారు. నెల్లూరు నల్గొండ రెండు జిల్లాలకు, కడప చిత్తూరు ప్రాంతాలకు ఈ ప్రాజెక్టు లాభిస్తుంది.

పచ్చే నెలాఖరులో సోమశిలకు శంకుస్థాపన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 23: నెల్లూరు నల్గొండ సరిహద్దుల ప్రాజెక్టులు ఈ రోజు 50 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసినదని, వచ్చే నెల ఆఖరున ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, ఆ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారని మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి వాయుడు అన్నారు.

ఈ ప్రాజెక్టుకి 17కోట్ల రూపాయలు అంచనా వేశారు. బడిపిల్లమందలి ఈ ప్రాజెక్టు మంజూరుచేశారు. నెల్లూరు నల్గొండ రెండు జిల్లాల ప్రాంతానికి, కడప చిత్తూరు ప్రాంతాలకు ఈ ప్రాజెక్టు లాభిస్తుంది.

పురపాలక సంఘాలకు సెప్టెంబరులో ఎన్నికలు

— ముఖ్యమంత్రి ప్రకటన

(సొంత విలేకరి)

తిరుపతి, ఏప్రిల్ 23 : రాష్ట్రంలోని అన్ని పురపాలక సంఘాలకు ఈ ఏడాది సెప్టెంబరు ఆఖరులోగా ఎన్నికలు జరుగుతాయని, కొత్త సంఘాలు ఆగస్టు 15 లేదా అని కాలం స్వీకారం చేస్తాయని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న సాయంకాలం ఇక్కడ పురపాలక సంఘ కార్యాలయ భవనానికి ప్రారంభోత్సవం చేస్తూ తెలియజేశారు.

మునుపటి ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుచే శంకుస్థాపన చేయబడిన ఈ భవనం 11.06 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించబడింది.

శ్రీ వెంగళరావు తమ ప్రసంగం చివర సాగిస్తూ తిరుపతిలో నీటి ఎద్దడి గురించి ప్రస్తావించారు. నిధుల కొరత వల్ల కళ్యాణీ రిజర్వాయర్ పథకం పూర్తి కాకుండా ఆగిరాదని ఆయన అన్నారు.

ఈ పథకాన్ని వచ్చే సంవత్సరం జూన్ నాటికల్లా పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించినదని, తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి 20 లక్షల రూపాయలు ఈ పథకానికి వెంటనే మంజూరు చేయవలసిందిగా దేవస్థానం ధర్మకర్తల మండలికి అదేశించడం జరిగిందని ఆయన తెలిపారు.

తిరుపతిలో మంచినీటి సరఫరా పరిస్థితిని మెరుగుపరచేందుకు జాప్యం చేయకుండా సకాలంలో పట్టణంలోని [illegible] లగు చర్యలు తీసుకోవలసినదిగా జిల్లా కలెక్టరు శ్రీ రాజాజీని ముఖ్యమంత్రి పెట్టుకున్నారు. కలెక్టరు ఈ సమస్యతో చేసి ప్రభుత్వం అనుమతి పొందకుండాచేసినప్పటికీ, ప్రభుత్వం అయిన చర్యలు ఆలస్యం కిస్తుందని తెలిపారు. అనువలికోసం మేము ఉండుండా సమాలంతో తగు చర్యలు తీసుకున్నట్టుగా ప్రభుత్వం ఏ అనుకూలిగా మంచిదనీ, పరిపాలన సమర్థవంతంగా జరిగేటట్టు వారికి స్వేచ్ఛ ఇవ్వడం అవసరమని అన్నారు. తిరుపతిలో మంచినీటి సమస్యకు సత్వరమే అయ్యేటట్టుగా అధిక భాగం భరించడానికి తిరుమల తిరుపతి దేవస్థానం ఇష్టపడుతుందేమో ప్రయత్నిస్తానని, దేవస్థానం ఒకటి, ప్రభుత్వం మరొకటి కాదు కాబట్టి ఆలాంటి పరిస్థితులు ఆస్కారంలేదని, ఈ సందర్భంలో అవసరమైన మొత్తాన్ని చెల్లించవలసిందిగా దేవస్థానాన్ని అదేశించడం ఒకటుతుందని శ్రీ వెంగళరావు అన్నారు.

తిరుపతిలో నీటి ఎద్దడి తగ్గించాలని స్థానిక కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ విజయభాస్కర్ రెడ్డి చేసిన విజ్ఞప్తిని ప్రస్తావించి, ముఖ్యమంత్రి [illegible] తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.

(మిగతా 3 వ పేజీలో)

వంశధారకు అదనంగా రు2కోట్లు కేటాయింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 23 : వంశధార ప్రాజెక్టుకు ఈ ఏడాది బడ్జెట్‌లో కేటాయించిన ఒకకోటి రూపాయలకు తోడు మరోరెండు కోట్ల రూపాయలు ప్రభుత్వం చెల్లించడానికి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు మంగళవారం ఇక్కడ విలేకరులతో శాసన మంత్రి శ్రీ వనితెడ్డి కృష్ణమూర్తి నాయుడు నేడు ఆంధ్రపత్రిక ప్రతినిధికి చెప్పారు.

కర్నూలు జిల్లాలోని ఎర్రకాలువపై గల ప్రాజెక్టు, రాయలసీమలో మరో రెండు మధ్యతరహా ప్రాజెక్టులను చేపట్టే పని ప్రారంభం చేసే సన్నాహాలు చేస్తున్నామని కూడా మంత్రి శ్రీ కృష్ణమూర్తి నాయుడు వివరించారు.

———o———

మద్రాసు, ఏప్రిల్ 23 : తమిళనాడు ప్రభుత్వం, ఆరోగ్య కారణాలవల్ల మద్రాసు పర్మిట్ పొందదలచిన కొత్తవారికి లక్షకు ఫీజులింద రు. 100 ఉ, పర్మిట్ పొడిగింపునకు రు. 50 ల ఫీజు నిర్ణయించింది.

అగ్రరాజ్యాల చర్యలకు ఇండొనీసియా. భారత్ సమిష్టి ప్రతిఘటన: చవాన్ సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 భారత్—ఇండోనీసియాలను సంబంధించిన కీలక పరిసర ప్రాంతాల్లో అగ్రరాజ్యాలు ఒకదానికి మరొకటి ప్రతికారంగా తీసుకొనే చర్యలు ప్రభావాన్ని పూర్తిగా నిర్మూలించలేక పోయినా, వాటి మిశ్రమంలో జాగరూకత వహించేందుకు ఉభయ దేశాలు సంయుక్తంగా కృషి చేయాలని విదేశాంగమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు సూచించారు.

ఏబంధరాజ్యాలూ భారత్,ఇండోనీసియాలు ఈ ప్రభావాన్ని తొలగించడానికి కృషి చేస్తున్న పని, కాని యిక అన్నవి సాధనకు మేము ఇంకా చాలా దూరం పయనించవలసి ఉన్నదని ఆయన అన్నారు. అగ్రరాజ్యాల చర్యలు భారత్ ఇండోనీసియాలు రెండిటికీ భిన్నదేశ సమస్యలను కల్పించవని ఆయన చెప్పారు.

ఒకర్తకు చెందిన కీలక, అంతర్జాతీయ ఉద్యమాల కేంద్రం, న్యూఢిల్లీకి చెందిన అక్షిణ ఏషియాలోని అధ్యయన సంస్థల సంయుక్త ఆధ్వర్యాన "భారత్—ఇండోనీసియా"లపై ప్రత్యేకమైన గోష్ఠికి శ్రీ చవాన్ ప్రారంభోపన్యాసం చేశారు.

ఈ గోష్ఠిలో ఇండోనీసియా నుంచి అధ్యక్షుడు సుహార్తో సహోదరుడు రెప్రెజెంటేటివ్ జనరల్ ఆలుమొలెహోపో, జనరల్ వోగుర్దాని, మేజర్ జనరల్ ఎం ఎల్ రతిమన్‌లు భారత్ తరఫున రక్షణవ్యవహారాల అధ్యయనసంస్థ డైరెక్టర్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం, ఎమర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మహ్మద్ అయూబ్, సాంకేతికుల ఇంజినీర్ పి. సి. ఆర్, [illegible] బారత రాయబారి సిపిర్‌గుప్తాలు పాల్గొంటున్నారు.

భారత్—ఇండోనీసియాలు తమ అనుభవాలను, ఆశయాలను బాగా అవగాహన చేసుకొనేందుకు మీలాగ, ఉభయదేశాలు తమ అనుభవాలను, ఉద్దేశాలను పరస్పరం పంచుకొనేందుకు విస్తృతమైన అవకాశాలకలవని శ్రీ చవాన్ అన్నారు. వీటి ప్రాతిపదికపై, ఈ ప్రాంతంలో శాంతి, సుస్థిరతలను పెంపొందించే విషయంలో సహకరించుకొనగల నిర్దిష్టమైన మార్గాలను కనుగొనడం సాధ్యమవుతుందని అన్నారు.

ఇండోచైనాలో కలుగుతున్న ఆశ్చర్యకర మైన మార్పులను గురించి శ్రీచవాన్ ప్రస్తావిస్తూ, ఈ పరిణామాల ప్రభావం భారత్, ఇండోనీసియాలపైన, అగ్రరాజ్యాలపైనా కూడా పడుతుందన్నారు. విదేశీ జోక్యం లేకుండా తమ అస్తిత్వాన్ని నిర్మించుకోనే, స్వాతంత్ర్యాన్ని రూపొందించుకోడానికి ఇండోచైనా ప్రజలు సాగించిన చిరోచిత పోరాటం ఫలితమే ఇండోచైనాలో ఎదుర్కొన్న పరిణామమని అయన అన్నారు.

1971 తర్వాత, బంగ్లాదేశ్ స్వతంత్ర దేశంగా ఆవిర్భవించడంలో ఉపఖండంలో పరిస్థితులకనుగుణమైన హద్దులు సంభవించినవని శ్రీచవాన్ అన్నారు.

సిబిరియాసియా కూడా సంక్షోభ స్థితిలో నుంచి మునిగిన వెంటనే రెండవ ఉపగ్రహం ప్రయోగించబడుతుందని భావిస్తున్నారు.

1980 నాటికి ఉపగ్రహ ప్రయోగ సాధనాలను గుణాత్మకంగా పెంచే అంతరిక్షంలో పరిభ్రమిస్తూ, ప్రత్యేకమైన ప్రయోగాలను జరపడం కోసం సిద్ధపడుతుండగా, భారత రెండవ ఉపగ్రహాన్ని కూడా సోవియెట్ భూభాగం నుండి ప్రయోగించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. భారత రెండవ ఉపగ్రహాన్ని కూడా సోవియెట్ భూభాగం నుండి తన ప్రయోగ సాధనాల ద్వారా ప్రయోగించడానికి సోవియెట్ యూనియన్ అంగీకరించింది.

రెండవ ఉపగ్రహం ప్రయోగానికి భారత సోవియెట్ దేశాల మధ్య నేడు ఒక ఒప్పందం కుదిరింది. ఒప్పందంపై భారత అంతరిక్ష పరిశోధన సంస్థ అధ్యక్షుడు ప్రొఫెసర్ ధవన్, సోవియెట్ శాస్త్రీయ విషయాల సంస్థ అధ్యక్షుడు మిస్టిస్లావ్ కిలెత్స్ సంతకాలు చేశారు.

'ఆర్యభట్ట' ప్రయోగం సందర్భంగా యిచ్చటకు వచ్చిన శ్రీ ధవన్ నేడు భారతీయ విలేకరులతో సమావేశమై రెండవ ఉపగ్రహం ప్రయోగ కార్యక్రమాన్ని సోవియెట్ శాస్త్రవేత్తల బృందంతో చర్చించి నిర్ణయించగలమని అన్నారు.

రెండవ ఉపగ్రహ ప్రయోగం ఎప్పుడు జరుగుతుందో తెలియరాలేదు. అయితే 'ఆర్యభట్ట' పరిభ్రమణ కాలపరిమితి 6 నెలలు ముగిసిన వెంటనే రెండవ ఉపగ్రహం ప్రయోగించబడుతుందని భావిస్తున్నారు.

(మిగతా 3 వ పేజీలో)

భారత్ రెండవ ఉపగ్రహం ప్రయోగానికి సన్నాహాలు

—రష్యాతో ఒప్పందం

మాస్కో, ఏప్రిల్ 23 : సోవియెట్ భూభాగం నుండి ప్రయోగించబడిన భారత తొలి ఉపగ్రహం 'ఆర్యభట్ట' ఇప్పటికి అంతరిక్షంలో పరిభ్రమిస్తూ, మిశ్రమాలపై ప్రయోగాలను జరపడం కోసం సిద్ధపడుతుండగా, భారత రెండవ ఉపగ్రహాన్ని కూడా సోవియెట్ భూభాగం నుండి ప్రయోగించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. భారత రెండవ ఉపగ్రహాన్ని కూడా తన భూభాగం నుండి తన ప్రయోగ సాధనాల ద్వారా ప్రయోగించడానికి సోవియెట్ యూనియన్ అంగీకరించింది.

రెండవ ఉపగ్రహం ప్రయోగానికి భారత సోవియెట్ దేశాల మధ్య నేడు ఒక ఒప్పందం కుదిరింది. ఒప్పందంపై భారత అంతరిక్ష పరిశోధన సంస్థ అధ్యక్షుడు ప్రొఫెసర్ ధవన్, సోవియెట్ శాస్త్రీయ విషయాల సంస్థ అధ్యక్షుడు మిస్టిస్లావ్ కిలెత్స్ సంతకాలు చేశారు.

'ఆర్యభట్ట' ప్రయోగం సందర్భంగా యిచ్చటకు వచ్చిన శ్రీ ధవన్ నేడు భారతీయ విలేకరులతో సమావేశమై రెండవ ఉపగ్రహం ప్రయోగ కార్యక్రమాన్ని సోవియెట్ శాస్త్రవేత్తల బృందంతో చర్చించి నిర్ణయించగలమని అన్నారు.

రెండవ ఉపగ్రహ ప్రయోగం ఎప్పుడు జరుగుతుందో తెలియరాలేదు. అయితే 'ఆర్యభట్ట' పరిభ్రమణ కాలపరిమితి 6 నెలలు ముగిసిన వెంటనే రెండవ ఉపగ్రహం ప్రయోగించబడుతుందని భావిస్తున్నారు.

1980 నాటికి ఉపగ్రహ ప్రయోగ సాధనాలను గుణాత్మకంగా పెంచే అంతరిక్షంలో పరిభ్రమిస్తూ, ప్రత్యేకమైన

గంటల పంచాంగం

శ్రీ రాక్షసనామ సం. చైత్ర శుద్ధ త్రయోదశి: 1975 వ సం. ఏప్రిల్ 24 సోమవారం రాశి: శు. త్రయోదశి: ఉ. 7.15, నక్షత్రం: తె. 4.13, హర్ష: రా. 7.35, కౌలవ కరణం: ఉ. 6.55 వరకు. వర్జ్యం: రా. 2.53 మొదలు 4.21 వరకు.

1975 వ సం. ఏప్రిల్ 25 శుక్రవారం శుక్ర: శు. పూర్ణిమ: రా. 1.25, చర: సా. 5.28, వర్జ్యం: రా. 10.39 మొదలు 12.8 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒరుజేయవి యొనరించిన
వరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథము కెల్లన్
(మహాభారతము)

శ్రీ రాక్షసనామ సం. చైత్ర శుద్ధ త్రయోదశి: గురువారం

ఆర్.టి.సి. అభివృద్ధి

—:o:—

ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ (ఎ.పి.ఎస్. ఆర్.టి.సి.) ఆదాయం 1974–75లో అంతకి ముందు సంవత్సరంకన్నా సుమారు వలభయి శాతం పెరిగిందని ఆ సంస్థ అధ్యక్షులు శ్రీ వలసని నరసింగరావు వెల్లడించారు. ఆదాయం 16 కోట్ల రూపాయలు పెరిగినప్పటికీ లాభాలు అంతగా పెరుగలేదని ఆయన అన్నారు. అదనపు వేతనాల భారం ఇంచుమించు 338 లక్షల రూపాయలని ఆయన అన్నారు. చివరికి మిగిలిన లాభం సుమారు 322 లక్షల రూపాయలు కొత్త సంవత్సరంలో ఆదాయం 71 కోట్ల రూపాయలు ఉండవచ్చునని శ్రీ నరసింగరావు అన్నారు. అయినా కొన్ని కోట్ల కాశాలు ఎక్కువ అవుతాయి.

టూపాయల ఋణ సేకరణ అవసరం కావచ్చునని ఆయన అన్నారు. పెట్రోలు పదార్థాల ధరలు బాగా మారిపోతున్న ఈ కాలంలో లాభ, నష్టాలని నిర్ణయించటం కష్టం. కాని, బస్సు వ్యాపారం లాభంగా సాగుతూనే ఉన్నది కాబట్టి టిక్కెట్ల రేట్లని తగ్గించటం రవాణా సంస్థకు అంత కష్టం కాదు. ప్రస్తుత పరిస్థితులలో అధిక భారం పట్ల ప్రజలలో కలిగే అసంతృప్తి రవాణా రేట్లని అదుపులో ఉంచగలదని ఊహించటానికి వీలులేదు. జరిగే సంవత్సరంలో కొత్త పెట్టుబడి 15 కో. రూ. ఉంటుందని తెలుస్తోంది. 700 కొత్త బస్సులు సర్వీసులోకి వస్తాయట. (పోయిన సంవత్సరం 730 కొత్త బస్సులు వాడకంలోకి వచ్చాయిట) బస్సులతో బాటు కొత్త బస్సు స్టేషనులు, డిపోలు కూడా నిర్మించబడుతాయని రవాణా సంస్థ అధ్యక్షుడు వెల్లడించారు. చాలా ఊళ్లలో ప్రయాణీకులకి కావలసిన సౌకర్యాలు బాగా లోపిస్తున్నట్లు తరుచు వెలువడే ఫిర్యాదులని బట్టి గ్రహించవచ్చు. ఆర్. టి. సి. వారు ఈ విషయమయి కొంత ఎక్కువ శ్రద్ధ తీసుకొనటం అవసరం. ఎటువంటి రవాణా సక్రమంగా నడవాలన్నప్పటికీ రోడ్లు మంచి స్థితిలో ఉండాలి. ఆర్.టి.సి. అభివృద్ధి పథకాలతోబాటు రోడ్డు అభివృద్ధి కూడా జరుగటం అత్యవసరం. ఈ సందర్భంలో ఆర్.టి.సి. జనరల్ మేనేజర్ శ్రీ అజిత్‌సింగ్ 180 కొత్త రూట్లని జాతీయం చేస్తున్నామని చేసిన ప్రకటనని కూడా గమనించాలి. రాష్ట్రంలో ప్రైవేటు బస్సుల కన్నా ప్రభుత్వం బస్సులే ఎక్కువగా నడుస్తున్నాయని ఆయన అన్నారు. ఇప్పటి ధోరణి కొనసాగితే పల్లెలూళ్లలో ప్రైవేటు బస్సులు అదృశ్యం కావచ్చు. ప్రయాణీకుల అభిప్రాయ సేకరణకి తరచు ప్రయత్నాలు జరిగినట్లయితే ఆర్.టి.సి. నిర్వహణ మరింత మెరుగుపడే అవకాశాలు ఎక్కువ అవుతాయి.

రాష్ట్రంలో హఠాత్తుగా 3 విద్యుత్ యూనిట్ల మూత

(ఆంధ్రపత్రిక విలేకరి)

హైదరాబాదు, ఏప్రిల్ 23: ఆంధ్రప్రదేశ్ అసలే తీవ్రమయిన విద్యుత్ కొరతను ఎదుర్కొంటున్న దశలో అకస్మాత్తుగా గత రెండు మూడు రోజులలో 145 మెగావాట్ల విద్యుదుత్పత్తి చేసే మరొక మూడు యూనిట్లు చెడిపోయి రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి మరింత విపరీతంగా పడిపోయింది.

కొత్తగూడెం విద్యుత్ కేంద్రం రెండవ విభాగంలో 85 మెగావాట్ల ఇన్నవ్వ యూనిట్ రామగుండంలో 20 మెగావాట్లు నెల్లూరులో 15 మెగావాట్లు ఉత్పత్తి చేస్తున్న యూనిట్లు దెబ్బతిని ఉత్పత్తి స్తంభించిపోయింది. ఇనిగాక కొన్ని వారాల క్రిందట ఎగువశిలేరులో ఒరాభావంతో కనీసం 40 మెగావాట్లయినా లభ్యమవుతున్న ఉత్పత్తి నిలిచిపోయిన విషయం తెలిసినదే. వీటితో అసలే తాకి చాలకుండా వున్న 520 మెగావాట్ల ఉత్పత్తి ఇప్పుడు దాదాపు 350 మెగావాట్లకు తగ్గిపోయింది. ఆంధ్రప్రదేశ్‌లో విద్యుదుత్పత్తి ఇంత తక్కువగా జరగడం గత పదిహేనేళ్లలో ఇదే మొదటి సారి అని చెప్పవచ్చు.

ఆందోళనకరంగా పరిణమించిన ఈ పరిస్థితి గురించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒరిస్సా ప్రభుత్వాన్ని తక్షణమే పది మెగావాట్ల విద్యుత్‌నైనా సరఫరా చేయమని కోరింది.

మొన్న సాయంత్రం ఇక్కడ జరిగిన ఉభయ రాష్ట్రాల ప్రతినిధుల చర్చల్లో నమావేశంలో రాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ జి. రాజారాం, ఒరిస్సా విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ దివ్యలోచన్ శేఖర్‌దేవ్ రాష్ట్రం కోర్కెను తెలియజేశారు.

ఒరిస్సాలో పొగులు విద్యుత్ వున్నందున ఈ కోర్కెను శ్రీ దేవ్ పరిశీలిస్తున్నారని తెలుస్తున్నది.

ఒరిస్సా వాదం

మాచ్‌ఖండ్ విద్యుదుత్పత్తి కేంద్రంలోని గత పదిహేనేళ్లుగా లభిస్తున్న విద్యుత్తులో పరిమితికి మించి ఆంధ్రప్రదేశ్ వాడుకున్న విద్యుత్ పైన ఇప్పటివరకు అయిన నిర్వహణ, నంపిణీ ఖర్చులు వెల్లించమని ఒరిస్సా ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని 21 న కోరింది.

ఉభయ రాష్ట్రాల సమిష్టి ప్రాజెక్టుగా చేపట్టబడిన మాచ్‌ఖండ్ కేంద్రంయొక్క కంట్రోలు బోర్డు సమావేశం 21 సాయంత్రం భువనేశ్వరంలో జరిగింది. రాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ జి. రాజారాం అధ్యక్షత వహించారు. ఒరిస్సా నీటిపారుదల, విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ దివ్యలోచన్ శేఖర్‌దేవ్ ప్రభుత్వ కార్యదర్శి శ్రీ యస్.ఆర్. పాటా, విద్యుత్ ప్రాజెక్టుల సీ ఇంజనీరు శ్రీ కె. యం.పట్నాయక్, ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి మండలి అధ్యక్షుడు శ్రీ నార్ల లాతారావు కార్యదర్శి శ్రీ ఉమావతి, చీఫ్ ఇంజనీరు శ్రీ ఎం. వి. అరిం ప్రభృతులు సమావేశంలో పాల్గొన్నారు.

ఒరిస్సామంత్రి శ్రీ దేవ్ ఈ సమావేశములో చేసిన పై విజ్ఞప్తిని పరిశీలించదనికి శ్రీ రాజారాం అంగీకరించారు. ఈ ఖర్చుల మొత్తం ఏ పేరుకు పుంటుందో లెక్కలు తయారుచేయమని ఆయనరాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి అధికారులను ఆదేశించారు. కంట్రోలు బోర్డు సమావేశమయినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని ప్రకటిస్తుందని శ్రీ రాజారాం సమావేశపు గంటలపేపు కొనసాగిన చేటి సమావేశానంతరం పత్రికా విలేకరులతో చెప్పారు.

పద్నాలుగేళ్ల తరువాత మాచ్‌ఖండ్ కంట్రోల్‌బోర్డు సమావేశం జరిగింది. సమావేశంలో ఈ పద్నాలుగేళ్లుగా చోటుకొనివున్న సమస్యలను గూర్చి విస్తృతంగా చర్చించి కొత్త ఇబ్బందులు రాకుండా తీసుకున్నారు. ఉభయరాష్ట్రాల మధ్య వున్న ఒప్పందం ప్రకారం ఆంధ్రప్రదేశ్ 70:30 నిష్పత్తిలో ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణలపై ఖర్చు భరించారు. అదే దామాషాలో విద్యుత్ వాడకం కూడా జరగాలి. గత పద్నాలుగేళ్లలో, ప్రాజెక్టు తిరగబడ్డంవల్ల ఆమోదం భవిష్యత్తులో జరగనప్పటికి సమాన అంచనాల తయారీ ఉద్యోగుల వేతనాల పెరుగుదల తదితర విషయాల పరిశీలన ఈ సమావేశంలో

(మిగతా 8 వ కాలంలో)

స్మగ్లర్ల పట్ల ప్రభుత్వం ఆపేక్ష: లోక్‌సభలో విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23: దొంగనాటు రవాణా వేసం చేసినందుకు నిర్బంధించబడిన వారిపట్ల, సక్రమరీతిలో మూసివేయబడిన ఇయిదేం పట్ల విపక్ష సభ్యులు చూపుతున్నట్టుగా మేము లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు కోపంతో నిరసన తెలిపారు.

దొంగనాటు రవాణా ఆరోపణపై జైలులో పెట్టబడిన వారికి, బయటకి వెళ్లిన వారికి, ఉపప్రధాన నారాయణ్ ఉద్యమం సందర్భంగా జైలులో పెట్టబడిన వారికి సగటున ఎంత ఖర్చు అవుతున్నదో చెప్పాలంటూ అడుగుతూ ప్రశ్న పై సభలో 45 నిముషాలపాటు వాగ్వాదం జరిగింది.

రేవీయాంగమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి అడిగిన జవాబులు ప్రతిపక్ష సభ్యులకు సంతృప్తి కలిగించక పోవడంతో అవి కోపోద్రిక్తతలో కూడిన వాగ్వాదాలకు దారి తీసింది. సభాధ్యక్షులవారికి అడ్డుగా పట్టిన ప్రతిపక్షానికి సభాపతి విజ్ఞప్తి చేశారు.

శ్రీ హనుమంతయ్య ప్రశ్న సందర్భంగా తాను సభాపతి ప్రతిపాదించి పట్టుకోవడానికి, దొంగనాటు రవాణాదార్లలో కొంత మంది ఫిల్మ్ స్టార్లు తరలించబడుతున్నారని ఖర్చు అయింతో చెప్పాలని ఆయన అడిగారు. ఒక దశలో సభాపతి ఆయనను ఉద్దేశించి హెచ్చరించడం కూడా జరిగింది.

శ్రీ కన్నయ్యని మందలించాలని ఒక దశలో శ్రీ ఆర్. ఎస్. పాండే మరి కొందరు కాంగ్రెస్ సభ్యులు సూచించారు.

ఇది కాంగ్రెస్ సభ్యులకు ప్రతిపక్ష సభ్యులకు మధ్య కోపోద్రేకంలో కూడిన వాగ్యుద్ధానికి దారి తీసింది. సభా కార్యక్రమం నిరాటంకాలు ఒక సుప్రీంకోర్టు న్యాయమూర్తికి పంపడానికి, సందర్భగానం ఉపక్రమించాక సభాపతి సంతృప్తి తెలిపారు. నిబంధనల ప్రకారం ఈరోజు సభా కార్యక్రమం ప్రకారం ప్రశ్నలు సమాధానాలు ప్రశ్నలు సభ్యులు లేవు నిష్క్రమించిన సభ్యులు తమ నిర్ణయాన్ని ఆమోదించవలసి వున్నదని అయిన అన్నారు. సభా కార్యక్రమానికి విఘాతం అవకుండా కలిగించడానికి వీలు లేదని ఆయన తెలిపారు.

న్యాయవేత్తలతో స్థిరమైన బృందం: అవినీతి ఆరోపణల దర్యాప్తుకు ఏర్పరచాలని వాజ్‌పేయి సూచన

లక్నో, ఏప్రిల్ 23: రాజకీయ రంగంతోను, ప్రజాజీవనంతోను సంబంధం గల వ్యక్తుల పై గల, అవినీతి ఆరోపణల దర్యాప్తు నిర్వహించేందుకు న్యాయశాస్త్రవేత్తలతోను విస్తృతికంగా వుండే వ్యక్తులతోను కూడిన ఒక శాశ్వతమైన దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేస్తే మంచిదని జనసంఘ నాయకుడు శ్రీ అటల్‌బిహారీ వాజపేయి నేడు సూచన చేశారు.

దర్యాప్తు చేయటానికి తగిన కేసు అని పైకి చూడి చూడగానే వ్యక్తం అవుతున్నట్టుగా యీ బృందం తన పరిశీలన ద్వారా కనుగొని లేక్కి చెప్పే వక్తంలో, దర్యాప్తు కమీషను చట్టం ప్రకారం, ఆ కేసుకు దర్యాప్తు చేయించాలి అని ఎత్తిక విశ్లేషణల గోష్ఠిలో మాట్లాడుతూ ఆయన పేర్కొన్నారు.

గోధుమ సేకరణ ధరను క్వింటాలు 1 కి రు. 105 నిర్ణయించటం ఆయన వ్యతిరేకిస్తూ, అంత తక్కువ రేటుకి ప్రభుత్వానికి తమ చెల్లించజాలమని రైతులు నిరాకరించటం వారి హక్కు అన్నారు. ఇందులో బలప్రయోగం జరిగేయెడల రైతులు ప్రతిఘటించగలరన్నారు.

దేశాన్నంతని ఒకే ఆహార మండలంగా చేయటం తమకి అభిమతమనీ, ఆహార ధాన్యాల రవాణాకు ఆటంకాలన్నీ తొలగించాలని వివిధ వస్తువుల ధరల స్థిరీకరణకి యిది దోహదం చేయటం మాత్రమే గాక, అవన్నీ మార్కెట్‌లో అందరికీ లభ్యం అవటానికి కూడా ఏలవుతుంది కాబట్టి ఆ విధంగా దేశాన్ని ఏక ఆహారమండలంగా చేయాలన్నారు. ఇక ప్రతిపక్షాల సంయుక్త పక్షం (ఫెడరల్ పార్టీ) ఏర్పాటు ప్రయత్నం పస్తావించి అది వచ్చే లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పుంచుకొని పొగుతున్నదనీ, గుజరాత్ ఎన్నికలలో దానికి నిమిత్తం లేదనీ పేర్కొన్నారు. కాంగ్రెసుకు వ్యతిరేకంగా వ్యవస్థీకరణ ఏర్పడే సూచన తమకు కనబడదనీ, అయితే సాధ్యమయినన్ని ఎక్కువ నియోజక వర్గాలలో కాంగ్రెసుకు ముఖాముఖి పోటీ ఏర్పాటు చేయటానికి మాత్రం ప్రయత్నాలు సాధ్యమయిన మేరకు జరుగగలవని అన్నారు.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: దక్షిణ మధ్య రైల్వేలో లాభి, అనకాపల్లి స్టేషనులమధ్య రైల్వేవంతెనకు సమీపంగా 28 నాటు బాంబులు మార్చి 28 న కనిపించాయని రైల్వే ఉపమంత్రి శ్రీ భూటాసింగ్ లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానంలో చెప్పారు.

వేలాది ఆహారధాన్యం బస్తాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23: దక్షిణ రైల్వేలోని వివిధ రైల్వే స్టేషనులలో 122706 బస్తాల ఆహార ధాన్యాలు 1975 మార్చి 22 నాటికి విడుదల కాకుండాఉండి పోయాయని లోక్‌సభలో రైల్వేశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ బుటాసింగ్ లిఖితపూర్వక సమాధానంలో చెప్పారు.

దక్షిణ రైల్వేవారు యీ విషయాన్ని తమిళనాడు ప్రభుత్వానికి తెలియజేశారు.

ఆహార ధాన్యాలు పెద్ద ఎత్తున రావడం, నిలువలు చేయడానికి తగినంతమంది లేకపోవడం, బ్యాంకుల ద్వారా పంపే రసీదులు అభ్యంకాకపోవడం, పరపతి స్తంభనవల్ల బ్యాంకులు డబ్బు చెల్లించనిదే రసీదులు భద్రపరచడంవంటి కారణాలవల్ల పరకు పార్టీలు తీసుకోలేకపోతున్నారు.

మాడూరి సమస్య

ములుగుందము సమస్య

(10 రు. బహుమతి పొందిన లేఖ)

మా పూరికి కొరాయిలు దేశారు కాని లని నమిరిపాటంలేదు. ఒక దిగుడు బావి మాత్రమే ఉంది. దేనిలో నీటి కొరత అధికంగా ఉంటుంది.

బి. పరిసిరెడ్డి, జె. రామిరెడ్డి, కుమారుడు, ములుగుందము పోస్టు, వయా కడివెళ్ల, కర్నూలుజిల్లా.

సిరసపలి పీఠి దీపాలు

కరెంటు వచ్చి 3 సంవత్సరాలయింది. కాని మాకు పీఠి దీపాలు లేవు.

పాలమురిసెట్టి అప్పారావు, రాము నాయుడుకుమారుడు, సిరసల్లి, లోటాన పేట్ట, అనకాపల్లి తాలూకా, విశాఖపట్నం జిల్లా.

పుదూరు సమస్య

మాదూరి బడికి భవనంలేదు. అద్దెగ్రామంలోని గ్రామం వచ్చి మాత్రం 15 సంవత్సరాలు అయింది.

బి. నారాయణయ్య, పుదూరు పోస్టు, వయా నాయుడుపేట, నెల్లూరుజిల్లా.

కాశ్మీరులో మరో 11 మంది కొత్త మంత్రులు

జమ్ము, ఏప్రిల్ 23: షేక్ అబ్దుల్లా నాయకత్వానగల జమ్ముకశ్మీర్ మంత్రివర్గంలో కొత్త ఎనిమిదిమంది సభ్యులతో 11 మంది సహాయ మంత్రులు చేరబోతున్నారు. 11 మంది సహాయ మంత్రుల జాబితాలో ప్రముఖుల స్వీకారం చేస్తారు. వీరిలో అల్పులు కాంగ్రెసు పార్టీకి చెందినవారు. ఒకరు ఇండిపెండెంటు.

పి. సి. సి. అధ్యక్ష పదవికి శ్రీ తోట రామస్వామి

(1 వ పేజీ తరువాయి)

అధ్యక్ష పదవికి అభ్యర్థిని బలపర్చే విషయమలో యీ రెండు పర్యాలపాట పృథుభాషి, నిదానస్తుడు అయిన శ్రీ తోట రామస్వామి పేరు విషయంలో మాత్రమే ఏకాభిప్రాయానికి వచ్చారని తెలుస్తున్నది.

ఇంతకుముందు ఇదివరకు రాష్ట్ర మంత్రిగా పనిచేసి ఇప్పుడు రాజ్యసభ సభ్యుడయిన ఒకరిని రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడుగా నియమించాలని శ్రీ బ్రహ్మానంద రెడ్డి వర్గం సూచించగా శ్రీ నరసింహారావు వర్గంవారు అభ్యంతరము చెప్పినట్లు ఆ తరువాత ఇరువర్గాలవారు శ్రీ రామస్వామి పేరును ఆమోదించినట్లుగా తెలుస్తున్నది.

శ్రీ రామస్వామి ఢిల్లీలో ఉండగా ప్రధాని శ్రీమతి గాంధీని గాని, కాంగ్రెసు అధ్యక్షురాలిని గాని కలుసుకోలేదు. రెండు వర్గాలు శ్రీ రామస్వామి శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలుసుకొంటారు. అయన రేపు సాయంత్రం ఆయన స్వగ్రామానికి బయలుదేరుతారు.

ఆంధ్రపత్రిక ప్రతినిధి నేడు శ్రీ రామస్వామిని కలుసుకుని ప్రశ్నించగా ఢిల్లీ పర్యటన చాలాకాలమయింది కాబట్టి స్నేహితులను చూడడానికి వచ్చామనీ, రేపు ఆంధ్రప్రదేశ్ ఎం. పి. లను కలుసుకుంటామనీ చెప్పారు.

ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ నరసింహారావు నిన్న సాయంత్రం ప్రధాని శ్రీమతి గాంధిని కలుసుకున్నారు. ఆదితో రాష్ట్ర కాంగ్రెసు విషయాలను గూర్చి శ్రీ నరసింహారావు చర్చించినట్లు తెలుస్తున్నది.

శాంతి చర్చలకు సైగాన్ ప్రభుత్వ సూచన: పి. ఆర్. జి. తిరస్కృతి

సైగాన్, ఏప్రిల్ 23: శాంతి చర్చలు జరపడానికి సంసిద్ధతను తెల్పుతూ సైగాన్ ప్రభుత్వం కొత్తగా చేసిన సూచనను విప్లవ వియత్నాం విప్లవ ప్రభుత్వం నేడు తిరస్కరించింది. వియాన్ వరాలు రాజధాని నగరం పైన కమ్ముకు వస్తున్నాయి.

సైగాన్‌కు ఇరవై మైళ్లంతాలలో సంబంధం లేకుండా నేడు ప్రభుత్వంతో తరచుగా పస్తున్న వియాన్ వరాల ధాటికి తట్టుకోలేక దక్షిణ వియత్నాం దళాలు హోవామోటాన్ అనే కొత్త పట్టణం నుంచి ఉపసంహరించుకున్నట్లు సైగాన్ సైనికాధికారులు తెలిపారు.

విదేశీ రాయబారి కార్యాలయాలలో రహస్య పత్రాలు తగులబెట్టబడుతున్నందు వల్ల ఆ కాలంలో పొగలు కమ్ముకుంటున్నాయని, నగరంలో నిస్సహాయతో కూడిన వాతావరణం నెలకొన్నదని రాయిటర్ వార్తాసంస్థ విలేకరి తెలిపాడు.

దక్షిణ వియత్నాం విప్లవ ప్రభుత్వంలో శాంతి సంభాషణలు జరుపడానికి సైగాన్ ప్రభుత్వం తన సంసిద్ధత తెలిపింది.

అధికారంలో పాలు పంచుకోడానికి కూడా పి. ఆర్. జి. కి అవకాశమివ్వగలనని సైగాన్ ప్రభుత్వం తన ప్రకటనలో పేర్కొన్నది.

కొత్త అధ్యక్షుడు ట్రాన్‌వాన్‌హువాంగ్ తన మంత్రివర్గాన్ని పూర్తిగా మార్చివేసి, సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుకు, శాంతి సాధన కృషికి దోహదం కాగలరని తెలుస్తున్నది.

తన కొత్త మంత్రివర్గంలోకి కమ్యూనిస్టులూని ప్రతిపక్షాలనుంచి అధ్యక్షుడు ట్రాన్‌వాన్‌హువాంగ్ తీసుకోగలరని పేర్కొనబడింది.

మరి 48 గంటలలో కొత్త మంత్రి వర్గం ఏర్పడగలదని భావిస్తున్నారు. పి. ఆర్. జి. తో ఈ మంత్రివర్గం శాంతి సంభాషణలు ప్రారంభిస్తుంది.

ఇదిలావుండగా బిన్‌థుయం రాష్ట్రం నిన్న పూర్తిగా విమోచన దళాల వశమైందని సమాచారం చేరింది. సైగాన్ తూర్పుగా సముద్ర తీరాన ఈ రాష్ట్రం వున్నది. దిని రాజధాని అయిన హోమ్‌టాన్ కూడా విమోచన దళాల వశమైంది. ఈ నగరంలోని సైగాన్ ప్రభుత్వ దళాలు నిన్న రాత్రి నౌకలో పారిపోయాయి.

అత్యవసర పరిస్థితి రద్దుకు మార్క్సిస్టుపార్టీ ఆందోళన

కలకత్తా, ఏప్రిల్ 23: అత్యవసర పరిస్థితి, రోజుకొక నిబంధనలు, అంతర్గత భద్రతా చట్టాన్ని ఎత్తివేయాలని దానికి ఒకవేపు కక్షిదారు నేతలు కలుసుకలిందిగా ప్రజాసంస్థలు, రాజకీయ పక్షాలు మార్క్సిస్టు పార్టీ కేంద్ర కమిటీ కోరింది.

విదేశాలనుంచి దేశానికి ముప్పు ఏర్పడ ముప్పుపున్న సాకులో అత్యవసర పరిస్థితి ఎత్తివేయాలన్న కోర్కెను తిరస్కరించడం వల్ల ఒక తీర్మానంలో పీరు నిరసన తెలిపారు.

నిరోధాజ్ఞలలో విడ్రోహ చర్యల ధోరణి కనిపించనంతవరకూ ప్రాథమిక పౌరుల అను లోగించే పక్షంలో, ఈ ప్రాథమిక హక్కులను అర్థంలేదని మార్క్సిస్టు పార్టీ తన తీర్మానంలో పేర్కొన్నది.

'ఆర్యభట' ఉపగ్రహం 46 సార్లు భూ పరిభ్రమణం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23: 'ఆర్యభట' ఉపగ్రహంలోని అన్ని యంత్రాలు సక్రమంగానే పని చేస్తున్నవని ఆకాశవాణి తెలియ జేసింది.

ఉప్పు శాస్త్ర ఉపగ్రహం శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రానికిపైగా ప్రయాణం చేసి వెళ్లింది. శ్రీహరికోట కేంద్రానికి ఒకసారి పదినిముషాలపేపు మరోసారి ఎనిమిది నిముషాలపేపు ఈ ఉపగ్రహం సమాచారాన్ని పంపింది.

'ఆర్యభట' 72 గంటలలో 46 సార్లు భూమిచుట్టు తిరిగింది. ఏటిలో 15 సార్లు శ్రీహరికోట కేంద్రానికి సమీపంగా ప్రయాణం చేసింది.

ఉపగ్రహంలోని యంత్రాలు సరిగా పని చేస్తున్నదీ లేదనీ పరిక్షించిన తర్వాత ప్రయోగ కార్యక్రమం కొద్దిరోజులలో శ్రీహరికోట కేంద్రం అజమాయిషీ క్రిందకు తీసుకు రాబడుతుంది.

ధార్ ప్రకటన

బాంబే, ఏప్రిల్ 23: లోయ రంగంలో భారత్ రష్యాల మధ్య సహకారం ఏ దేశానికీ వ్యతిరేకంగా ఉద్దేశించబడ్డదికాదని బాంబేలో భారత రాయబారి శ్రీ డి. పి. ధార్ నిన్నపేర్కొన్నారు.

"కాస్మోనాట్ గ్రుయా ప్రసవ" అనే పత్రిక విలేకరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రీ ధార్ మాట్లాడుతూ 'ఆర్యభట' ఉపగ్రహ ప్రయోగం పట్ల ప్రపంచంలో చాలామంది హర్షం తెలుపుతారన్న విషయం తమకు తెలుసు నని దీన్ని పలో విధంగా వ్యాఖ్యానించేవారు కూడా పుండవచ్చునని అన్నారు.

"పేరు నమోదు"

ఆర్యా, ప్రస్తుతం ప్రతి జిల్లాలోను అన్ని ప్రాంతములనుండి, ఎవరికి వారు స్వయంగా తమ జిల్లా ముఖ్య కేంద్రంలో ఉన్న ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజిని దర్శించి అందు తమ పేరును "నమోదు" (రిజిస్ట్రేషన్) చేయించుకొనుచుండుట, చదువులు కీయదుము తెలిసినదే.

కాని ఈ సుధ్య కొంతమంది ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజికి వెళ్లకుండానే, "పేరు నమోదు"కి సంబంధించిన దరఖాస్తు ఫారమును పూర్తిచేసి, కావలసిన సర్టిఫికెట్సు యొక్క ఫోటో కాపీలను జతపరచి, పోస్టు ద్వారా ఎంప్లాయిమెంట్ ఆఫీసరుగారికి పంపి, వారి నుంచి తమ పేరు "నమోదు" అయినట్టుగా కార్డును పొందుచున్నారు.

అందువలన ఇది తెలిసిన కొద్దిమందికి మాత్రమే సరిమితమై పర్యవసించుచున్నదా, లేక విధానమును యాపాందించి ప్రకటన ద్వారా తెలియజేసిన, ఇకనుండు "నమోదు" చేయించుకోదలచువున్న సమస్తులు, కావలసినవో ఈ ఆదేశాలు మరుగా పనియోగించుకొనుచుని, ఇలయినూ అమలు ఎంప్లాయిమెంటు అధికారులు నా నుకని తెలియజేసు కొనుచున్నాను.

పి. ఎల్. ఎన్. పరమేశ్, పల్నూరు, వ. గో. జిల్లా.

చిల్లర సమస్యలు

ఆర్యా, బస్సులు బంధపురం ఇంటికని పట్టిపాడు, ఒంగోలు వెళ్లుట జరిగింది. 2, 3 లోపల కొనుకొని పట్టిపాడు నుండి ఒంగోలు వెళ్లవలసి వచ్చింది. పట్టిపాడు నుండి ఒంగోలుకు చార్జి 0.80 పైసా రూపాయి కానితం యిచ్చినచో మిగిలిన చిల్లర ఇవ్వక కండక్టర్లు (ఒంగోలు డిపో) లోటి ప్రయాణీకులను ఇబ్బంది పెడుతున్నారు. ఇక 0.60 పైసా టిక్కెట్టు తీసుకున్నవారికి కూడా మిగిలిన 0.40 పైసా కూడా ఇవ్వకుండా ఇబ్బందిపెట్టిన సందర్భములు లేకపోలేదు. ఒకసారి ఇద్దరు ముగ్గురు ఆ చిల్లర గురించి అడుగగా వారిని కసురుకుని, ఇంకా బస్సు ఎక్కి కూర్చుని వుండుకునంతోషించండి, దిగు అని గద్దలాగ దింపి వారి గ్గోలు మిన కుండా తలుపుపేసి "కైలా" వెళ్లిపోవు సమయములు కూడా గలవు. ఈ విషయం గురించి పట్టిపాడులోని తోటి ప్రయాణీకులను అడుగగా వారు నన్ను మీకు ఇష్టము కొద్ద. "ఆ కండక్టర్లిం దరూ ఆంధ్రే, అమంతే యీ పిల్లి పాడు ప్రయాణీకులు 25 పై. 20 పై. 10 పై. తరిగి అయగుదారు. ఆంతా పిసినారులు అని పోలన చేయుదురని" విన్పించారు. అదే విధంగా వారు (పట్టిపాడువారు గాని ఇరవలు గాని) పట్టిపాడునుపోవుట పలన కండక్టర్లం దరికి అలవాటు అయింది. ఇదుక లోటి కండక్టర్లందరూ సాటి ప్రయాణీకుల ఇబ్బందులను గుర్తించి సాధ్యమయినంత వరకు తొలగించగలరని అడుగుచున్నా. ఒక గోలు జిల్లా డిపో చేయబడుగారి ఈ వర్గ తీసుకోవలని అనుకుంటాను. ఈ విధంగా లోటు కండక్టర్లను అనుమానపరచుట నా ఉద్దేశంకాదు. ఇవి ఈ విధంగా జరాయిటకు నేను నిండు చింతించుచున్నాను.

వి. వి. పాల్. ఎన్. పరమేశ్, 11/3, ఎన్. ఎన్. పురం, గుడివాడ.

రైతులపై ఒత్తిడి

ఆర్యా, దాన్య పూర్తిగా ప్రతి రైతు తన భార్య మంగళసూత్రములు కూడా తాకట్టు పెట్టి డబ్బు తెచ్చి నట్టుగా, పురుగు మందులకు ఖర్చుపెట్టినారు. సంటను పండించినారు చేతికి వంట వచ్చినది. కాని ఇదే సమయంలో "గోరుచుట్టుపై రోకలి పోటు"వలె రెవెన్యూవారు భూమి దున్న కట్టుమని రైతులను బలవంతం చేయుచున్నారు. రైతు చేతికి వచ్చిన ధాన్యమును కదలనీయకుండా భూమి దున్న కడితే గాని అమ్ముకోవద్దు అని అడ్డగించుచున్నారు. కాని రైతు ఈ పరిస్థితులలో ఏమి చేస్తాడు? పైసా కూడా లేని ఈ సమయములో రైతు ధాన్యము అమ్ముకోకుండా భూమి దున్న ఎలా కదలగాడు? దాన వెంటనే రైతులు అప్పు ధాన్యమును అమ్ముకొనుటకు వీలు పడనీయకపోయే. ఆ వచ్చిన సొమ్ముతో మీ భూమి దున్న కట్టుమని రైతులను బలవంతం చేయుచున్నారు. రైతు చేతికి వచ్చిన ధాన్యమును కదలనీయకుండా భూమి దున్న కడితే గాని అమ్ముకోవద్దు అని అడ్డగించుచున్నారు. కాని రైతు ఈ పరిస్థితులలో ఏమి చేస్తాడు? పైసా కూడా లేని ఈ సమయములో రైతు తన వెంటనే రైతులు అప్పు ధాన్యమును అమ్ముకొనుటకు వీలు పడనీయకపోయే. ఆ వచ్చిన సొమ్ముతో మీ భూమి తిన్న కడతారు. కావున రైతులను ఈ అనాచారము కష్టపడుచున్న కలెక్టర్‌గారికి, తహసీల్దార్‌గారికి ఈ నెల రోజులు గడువు పెడిగిం ప్రార్థించుచున్నాను.

కుసాధరాజు ధర్మరాజు, సుబ్బిరాజు, కుమారుడు, పెదకాపవరం, భీమవరం వ. గో. జిల్లా.

చిత్ర విచిత్రం

హిప్పీలపాట ఖర్చు లక్ష!

కాస్టిలి పిక్చర్ నిర్మాతలు, దర్శకుడు ఎం. సుబ్రహ్మణ్యరావు అదనపు సదుపాయంగా యిటీవల అయిన లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టి ఈ చిత్రం తీశారు.

దుష్టులు రుగ్మతుండిలలను, వారి లక్ష్యం చర్యలను బాపటం చెయ్యడం కోసం హీరో హీరోయిన్ హిప్పీ వేషంతో



తమ రూపాలను మార్చుకొని, అనుకున్న విధంగా వెళ్లారు.

డాక్టర్

అగ్రికల్చరల్ మార్కెట్ కమిటి, మచిలీపట్నం టెండరు నోటీసు

మచిలీపట్నం అగ్రికల్చరల్ మార్కెట్‌కమిటీ యార్డులో ఈ దిగువ సమకూరించిన పనులు చేయుటకు వేరువేరు సీలువేసిన టెండర్లు పి. డబ్ల్యు. డి., అండ్ బి, అగ్రికల్చరల్ కంట్రాక్టర్లనుండి తేది 24—5—74 మధ్యాహ్నం 2 గంటలవరకు అగ్రికల్చరల్ మార్కెట్లు కమిటీ సెక్రటరీ వారిచేగాని వారిలేనమతి పొందినవారిచేగాని మార్కెట్టు కమిటీ కార్యాలయంవద్ద తీసుకొనబడును. ఆరోజున 3 గంటలకు సదరు టెండర్లు అప్పటికి వచ్చియుండు టెండరుదార్లు లేకవారి ఏజంట్లు సమక్షమున తెరువబడును.

క్ర. నం.	పని వివరము	అంచనాలేటు	పనిపూర్తి గడువు	కంట్రాక్టు జమదినము	టెండరు ఫారము	టెండరు ఖరీదు
	అగ్రికల్చరల్ మార్కెట్టు యార్డు(మచిలీపట్నం)	టా		టా.		టా.
1.	ఉత్తరము వైపు గ్రామ గోడుకట్టుటకు.	27000/-	4నెలలు	675/-	అన్నిపు	20
2.	డబ్ల్యు. బి. యు. 'B' రోడ్డుపైనుండు	43000/-	6నెలలు	1075/-		20

టెండరు నోట్సులు తేది 19—5—75 నుండి 22—5—75 వరకు పని దినములలో సమ్మె వెళ్ళిన అగ్రికల్చరల్ మార్కెట్టు కమిటీ కచేరీలోగల కార్యాలయములో ఉదయము 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పొందవచ్చును. టెండరు నోట్సులు కొన్నవారు ఎట్టి పరిస్థితులలోను తిరిగి యివ్వబడవు.

మిగతా వివరములకు పై కార్యాలయము ఎరిచేయు కాలములో తెలుసుకొనగలరు.

(సం.) జి.వి. గున్నయ్యశెట్టి. చైర్మన్ (సం) యం. ఎ. రహీం. సెక్రటరీ.

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ టెండరు నోటీసు

ఈ క్రింద వివరించిన పనులకు సీలువేసిన టెండర్లను యీక్రింది సంతకదారునికి మరియు పేరుగల ఫారములనుండి కోరబడుచున్నవి.

